డాక్టర్ ఖాదర్‌వలీకి సన్మానం

డాక్టర్ ఖాదర్‌వలీని సత్కరిస్తున్న కిన్నెర రాధాకృష్ణ

రవీంద్రభారతి, నవంబర్19 : నర్సింగ్ మైహోమ్ అవతార్‌లో మంగళవారం సీనియర్ సిటిజన్స్ ఆధ్వర్యంలో పద్మశ్రీ అవార్డు గ్రహీత డాక్టర్ ఖాదర్‌వలీ అవగాహన సదస్సు, సన్మాన కార్యక్రమం నిర్వహించారు. కిన్నెర రాధాకృష్ణ, విజయ్‌కుమార్ డాక్టర్ ఖాదర్‌వలీని సత్కరించారు. ఈ సందర్భంగా ఖాదర్‌వలీ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ.. ప్రపంచ గ్లోబలైజేషన్‌లో ప్రతి మనిషికి భయంకరమైన కాన్సర్, బీపీ, షుగర్ లాంటి వ్యాధులు వస్తున్నాయని, ప్రతి ఒక్కరూ ఆరోగ్యంపై శ్రద్ధ తీసుకోవాలన్నారు. మన పూర్వీకులు పండించిన పంటలైన రాగులు, సజ్జలు, కొర్రలు, అరికలు, జొన్నలు వంటి మిల్లెట్స్(చిరుధాన్యాలు) ఉపయోగించడం వల్ల మనిషి వంద సంవత్సరాల పాటు సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారని ఈ అవగాహన డాక్టర్ ఖాదర్‌వలీ చెప్పారు. ముఖ్యంగా 50 సంవత్సరాలు దాటిన వారికి ఏదో జబ్బు సంభవిస్తుందన్నారు.

రెండో రోజు.. బొడ్రాయి పునఃప్రతిష్ఠాపన

అంబర్‌పేట దేవస్థాన సేవాసమితి ఆధ్వర్యంలో బొడ్రాయి పునఃప్రతిష్ఠ మహోత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమాల్లో సేవా సమితి అధ్యక్షుడు వై.శంకర్‌గౌడ్, ప్రధాన కార్యదర్శి మల్లికార్జున్‌గౌడ్, కార్యదర్శి చెంగలి సుధాకర్, కార్యనిర్వాహక కార్యదర్శి కిశోషోర్, కోశాధికారి శ్రీధర్‌గౌడ్, చీఫ్ అడ్వైజర్ కె.దుర్గాప్రసాద్‌రెడ్డి, చైర్మన్ పంజాల జ్ఞానేశ్వర్‌గౌడ్, వైస్ చైర్మన్ గడ్డం లక్ష్మణ్‌గౌడ్, ఫైనాన్స్ కమిటీ కన్వీనర్ పి.గిరిధర్ గౌడ్, అంబర్‌పేట బొడ్రాయి పునఃనిర్మాణ కమిటీ కన్వీనర్ సి.శ్రీనివాస్‌ముదిరాజ్ పాల్గొన్నారు. – అంబర్‌పేట

కూచిపూడి పోటీల్లో చిన్నారి ప్రతిభ

అరుణాచల దేవస్థానం ఆహ్వానం మేరకు దేవాలయంలో మంగళవారం నిర్వహించిన కూచిపూడి పోటీల్లో నగరానికి చెందిన చిన్నారి గోనె నారాయణి పాల్గొని నృత్యాలతో చూపరులను ఆకట్టుకుంది. నల్లకుంట డివిజన్ తిలక్‌నగర్‌కు చెందిన గోనె కార్తీక్‌రావు, వంశిక దంపతుల కుమార్తె నారాయణి(6)ఒకటవ తరగతి చదువుతుంది. కూచిపూడి నృత్యంలో ప్రతిభ కనబర్చిన నారాయణి బెస్ట్ ఫర్మామెన్స్ అవార్డు అందుకుంది. – కాచిగూడ, నవంబర్ 19

నత్త నడకన అంబర్‌పేట ఫ్లై ఓవర్ పనులు

ఛే నంబర్ చౌరస్తాలో పైప్‌లైన్ కోసం తవ్వి వదిలేసిన ప్రాంతం

- ఛే నంబర్‌లో పైప్‌లైన్ కోసం తవ్వి వదిలేసిన వైనం
- అవస్థలు పడుతున్న వాహనదారులు
- పనులు చేపట్టని కాంట్రాక్టర్
- ఉన్నతాధికారులు పట్టించుకోవాలని వేడుకోలు

అంబర్‌పేట, నవంబర్ 19: అంబర్‌పేట ఛే నంబర్ చౌరస్తాలో నిర్మిస్తున్న ఫ్లై ఓవర్ నిర్మాణం నత్తనడకన సాగుతుండడంతో ప్రజలు, వాహనదారులు నరకం అనుభవిస్తున్నారు. కొన్ని ఏండ్లుగా ఈ పనులు సాగుతుండటం..ఎక్కడ పడితే అక్కడ రోడ్డును తవ్వి పనులు చేపట్టకపోవడంతో నిత్యం వాహనదారులు పడుతున్న ఇబ్బందులు వర్ణనాతీతం. దీనికి తోడు జీహెచ్ఎంసీ, ట్రాఫిక్, సంబంధిత పనులు చేస్తున్న కాంట్రాక్టర్ మధ్య సమన్వయలోపం ఇక్కడి వారికి శాపంగా మారింది. ఆరేండ్లుగా ఈ పనులు కొనసాగుతున్నాయి. అయితే ఏడాదిన్నర కాలంగా శ్రీరమణ చౌరస్తా నుంచి ఛే నంబర్ వరకు రోడ్డును పూర్తిగా మూసివేశారు. దీంతో వాహనదారులు అలీకేఫ్ చౌరస్తా మీదుగా రాకపోకలు సాగించాల్సిన దుస్థితి ఏర్పడింది. యుద్ధ ప్రాతిపదికన చేపట్టి రోడ్డును నిర్మించి అందుబాటులోకి తెచ్చారు. అయినప్పటికీ ఈ మార్గంలో ట్రాఫిక్ పోలీసులు వాహనాల రాకపోకలను అనుమతించడం లేదు. దీనికి తోడు ఛే నంబర్‌లో సిగ్నల్ లైట్లు పనిచేయకపోవడం, అక్కడ బారికేడ్లు ఏర్పాటు చేయడంతో వాహనాలు యూ టర్న్ తీసుకొనే సమయంలో ట్రాఫిక్ జామ్ ఏర్పడుతుంది. అదేవిధంగా ఈ చౌరస్తాలో జీహెచ్ఎంసీ ఇంజినీరింగ్ విభాగం వరదనీటి కాలువల పని పూర్తి చేసినప్పటికీ నెల రోజులుగా ఫ్లై ఓవర్ కాంట్రాక్టర్ తమ పని ఇంకా ఉందని రోడ్డును తవ్వి భారీ గోతిని తీసి వదిలేశాడు. ఈ పనుల దీనిపై ఇటీవల నమస్తే తెలంగాణలో వార్తా కథనం ప్రచురితం కావడంతో శ్రీరమణ చౌరస్తా నుంచి ఛే నంబర్ వరకు పనులు జాప్యం వల్ల వాహనాలు రాకపోకలు సాగించడానికి తీవ్ర ఇబ్బందులు పడాల్సివస్తుందని వాహనదారులు ఆవేదన చెందుతున్నారు. జీహెచ్ఎంసీ, ట్రాఫిక్, అంబర్‌పేట ఫ్లై ఓవర్ నిర్మాణ కాంట్రాక్టర్ మధ్య సమన్వయ లోపం కారణంగా పనుల్లో జాప్యం జరుగుతుందని ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా పనులు వేగంగా జరిగేలా సంబంధిత కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

శ్రీరమణ చౌరస్తాలో ఏర్పాటు చేసిన నో ఎంట్రీ బోర్డు

ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి

ఫిష్ మార్కెట్‌లో పర్యటించి సమస్యలను తెలుసుకుంటున్న ఆనంద్‌కుమార్‌గౌడ్

అబిడ్స్, నవంబర్ 19 : ప్రజా సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తున్నట్లు గోషామహల్ నియోజకవర్గం బీఆర్ఎస్ నాయకుడు ఎం. ఆనంద్‌కుమార్‌గౌడ్ అన్నారు. నియోజకవర్గం పరిధిలోని బేగంబజార్ ఫిష్ మార్కెట్ తదితర ప్రాంతాలలో ఆయన పర్యటించి ప్రజల సమస్యలను తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. చెత్తను వెంట వెంటనే తొలగించేందుకు చర్యలు తీసుకోవడంతో పాటు జీహెచ్ఎంసీ 14–సర్కిల్ ఈఈతో కలిసి నూతన రోడ్డు పనులను చేపట్టేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ప్రజలకు ఏ విధమైన సమస్యలున్నా తన దృష్టికి తీసుకు వస్తే అధికారులపై వత్తిడి తీసుకువచ్చి పనులు చేయిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అహ్మద్, రాజ్‌కుమార్ సింగ్, మున్న భాటి, రాము, సుదర్శన్, ప్రేమ్ ఠాకూర్, ఆకాశ్ స్వామి పాల్గొన్నారు.

అయోధ్యకు.. నల్లకుంట వాసులు

అయోధ్యకు వెళ్తున్న వారికి శుభాకాంక్షలు తెలిపి యాత్రను ప్రారంభించిన కావ్య కిషన్‌రెడ్డి, కార్పొరేటర్ వై.అమృత

అంబర్‌పేట, నవంబర్ 19: నల్లకుంట డివిజన్‌కు చెందిన పలువురు రామభక్తులు మంగళవారం కాచిగూడ రైల్వేస్టేషన్ నుంచి అయోధ్యకు బయలుదేరి వెళ్లారు. ఈ యాత్రను కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి సతీమణి కావ్య కిషన్‌రెడ్డి, నల్లకుంట కార్పొరేటర్ వై.అమృత జెండా ఊపి ప్రారంభించారు. యాత్రకు వెళ్తున్న భక్తులను శివసేన తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎ.సుదర్శన్ సన్మానించారు. వారికి మిఠాయిలు తినిపించారు. అయితే వీరంతా శ్రీగంగా గౌరీశ్వర భజన మండలికి చెందిన వారు కావడం.. వీరు అయోధ్య రామ మందిర ఆలయంలో భజనలు, కీర్తనలు ఆలపించే అవకాశం రావడంతో బయలుదేరి అయోధ్యకు వెళ్లారు. ఈ కార్యక్రమంలో భజన మండలి అధ్యక్షుడు కాపరవేని లింగం, సంగీత గురువులు పూస నర్సింహ తదితరులు ఉన్నారు.

పేరుకుపోయిన చెత్త తొలగింపు

అంబర్‌పేట, నవంబర్ 19 : బాగ్‌అంబర్‌పేట డివిజన్ పరిధిలోని శ్రీనివాసనగర్, అయ్యప్ప టెంపుల్ వద్ద గల కరెంటు ట్రాన్స్‌ఫార్మర్ చుట్టూ పేరుకుపోయిన చెత్తను డివిజన్ కార్పొరేటర్ బి.పద్మావెంకటరెడ్డి మంగళవారం పారిశుధ్య కార్మికులు, ట్రాన్స్‌కో సిబ్బందిని సమన్వయపరిచి తొలగింపజేశారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ ఆదిల్, బీఆర్ఎస్ నాయకులు మిర్యాల శ్రీనివాస్, గోవిందు అర్జున్, టి.రమేశ్, గుంట శ్రీధర్, సంతోష్‌రెడ్డి, మహేశ్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

శ్రీనివాసనగర్, అయ్యప్ప టెంపుల్ కరెంట్ ట్రాన్స్‌ఫార్మర్ వద్ద పేరుకుపోయిన చెత్తను తొలగింపజేస్తున్న కార్పొరేటర్ పద్మారెడ్డి

ఘనంగా నారాయణ స్పోర్ట్స్ మీట్

పాఠశాల విద్యార్థులతో ఈస్ట్ జోన్ డీసీపీ డా.బి.బాలస్వామి, ఒలంపిక్స్ సెక్రటరీ మల్లారెడ్డి తదితరులు

అంబర్‌పేట, నవంబర్ 19 : అంబర్‌పేటలోని మున్సిపల్ మైదానంలో నారాయణగూడ జోన్ నారాయణ పాఠశాలల స్పోర్ట్స్ మీట్ మంగళవారం ఘనంగా జరిగింది. ఈస్ట్‌జోన్ డీసీపీ డా.బి. బాలస్వామి, ఒలంపిక్స్ సెక్రటరీ మల్లారెడ్డి ఈ మీట్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా డీసీపీ మాట్లాడుతూ.. క్రీడల ద్వారా మానసికోల్లాసంతో పాటు సోదరభావం పెంపొందుతాయన్నారు. అలాగే ఓడినవారు నిరుత్సాహపడకుండా అది గెలుపునకు నాందిగా మలచుకోవాలని సూచించారు. ఒలంపిక్స్ సెక్రటరీ మల్లారెడ్డి మాట్లాడుతూ.. విద్యార్థులే దేశ భవిష్యత్తు అని, విద్యార్థులంతా సాంకేతిక సంపదగా మారాలని అన్నారు. నారాయణ యాజమాన్యం ఇలాంటి ఈవెంట్స్ నిర్వహించడం చాలా ఆనందదాయకమని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంస్థ జీఎం గోపాల్‌రెడ్డి, ఏజీఎం బాలపరమేశ్వరరావు, నారాయణగూడ జోన్ నారాయణ స్కూల్స్ ప్రిన్సిపాల్స్, కో–ఆర్డినేటర్లు, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

22న కురుక్షేత్ర అనుస్మరణాయ పుస్తకావిష్కరణ

రవీంద్రభారతి, నవంబర్19 : కురుక్షేత్ర యుద్ధంపై వచ్చిన కలను రచయిత అరుణ్ కొత్త పుస్తకంగా మలిచారు. కురుక్షేత్ర అనుస్మరణాయ పార్ట్ వన్ పేరిట ప్రచురించి ఈ నెల 22వ తేదీ ఉదయం 10 గంటలకు రవీంద్రభారతిలో విడుదల చేయన్నట్లు ఆయన తెలిపారు. వాసవి మహిళా సమాఖ్య ఇంటర్నేషనల్ అధ్యక్షురాలు ఉప్పల రాజ్యలక్ష్మి, బీఆర్ఎస్ నేత బొగ్గారపుదయానంద్ ఈ పుస్తకావిష్కరణలో పాల్గొంటారని ఆయన తెలిపారు. 250 బీసీ కాలంలో ఒక తెలివైన గణిత శాస్త్రజ్ఞుడు లోతుగా పరిశోధన చేస్తూ కురుక్షేత్ర పురాణ యుద్ధానికి అద్భుతమైన సమాంతరాలను కనుగొనడమే ఈ పుస్తక ప్రధాన మూలమని రచయిత అరుణ్ కొత్త తెలిపారు.

ప్రతిభా పురస్కారాలకు దరఖాస్తులు ఆహ్వానం

వివరాలను వెల్లడిస్తున్న అంబర్‌పేట నియోజకవర్గం పద్మశాలి సంఘం ప్రతినిధులు

అంబర్‌పేట, నవంబర్ 19 : అంబర్‌పేట నియోజకవర్గం పరిధిలో ఉంటున్న పద్మశాలి విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు అందజేస్తున్నామని సంఘం ప్రతినిధులు తెలిపారు. డిసెంబర్ 1వ తేదీ ఆదివారం రోజున పది, ఇంటర్, డిగ్రీ ఉత్తీర్ణులైన వారికి ఈ పురస్కారాలు ఇస్తున్నట్లు వెల్లడించారు. సంఘం అధ్యక్షుడు వర్కాల కృష్ణ, ప్రధాన కార్యదర్శి చిలక శివ్‌కుమార్, కోశాధికారి భీమనపల్లి అశోక్, సలహాదారుడు డా.పుట్ట పాండురంగయ్య, ఉపాధ్యక్షుడు ఎలగందుల అంజయ్య, గంగిశెట్టి సత్తయ్య, కార్యనిర్వాహక కార్యదర్శి గంజి వెంకటరమణ, కార్యదర్శి గంగిశెట్టి మల్లేశ్, సభ్యులు ఆవుల రాములు, రాజేందర్ నాగుల, డివిజన్ అధ్యక్షుడు పెద్ద బొమ్మ దామోదర్, ఈడెం యాదగిరి తదితరులు మాట్లాడారు. 2023–24 లో ఉత్తీర్ణులైన విద్యార్థులు వారి మార్కుల మెమో, కులం సర్టిఫికెట్, ఆధార్ కార్డుల జిరాక్స్‌లను తీసుకొని శివం రోడ్డులోని న్యూ ఆజాం కాంప్లెక్స్‌లో గల సంఘం కార్యాలయంలో సమర్పించాలని చెప్పారు. వివరాలకు సెల్: 9391396698, 6303892970లలో సంప్రదించాలని అన్నారు.

లోక్‌మంతన్ భాగ్యనగర్ పోస్టర్ ఆవిష్కరణ

పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న డీడీ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు

అంబర్‌పేట, నవంబర్ 19 : ఈ నెల 21 నుంచి 24 వరకు హైటెక్‌సిటీలోని శిల్పకళావేదికలో నిర్వహిస్తున్న లోక్‌మంతన్ భాగ్యనగర్–2024 అతి పెద్ద కల్చరల్ ఈవెంట్ పోస్టర్‌ను మంగళవారం డీడీ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు ఆవిష్కరించారు. కాలనీలోని దుర్గాబాయి దేశ్‌ముఖ్ విగ్రహం వద్ద కాలనీ అసోసియేషన్ అధ్యక్షుడు కె.లక్ష్మీకాంత్‌రెడ్డి, బీజేపీ హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడు డా.ఎన్.గౌతంరావు, ఉపాధ్యక్షుడు పి.గోవర్ధన్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శులు ప్రసన్న, డా. పుట్ట పాండురంగయ్య, కోశాధికారి వీణా డిగ్గీకర్, కార్యవర్గ సభ్యులు సుబ్బారెడ్డి, కరణ్ రెడ్డి, రఘువీర్‌రెడ్డి, ఆర్.రాంరెడ్డి తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ ఈవెంట్‌ను విజయవంతం చేయాలని వారు కోరారు.

క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం



అంబర్ పేట డివిజన్ వాటర్ వర్క్స్ మైదానంలో మంగళవారం బిలాల్ టైగర్స్ క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్థానిక కార్పొరేటర్ విజయ్ కుమార్‌గౌడ్ హాజరై తొలి మ్యాచ్‌ను ప్రారంభించారు. క్రికెట్ టోర్నీ నిర్వహిస్తున్న నిర్వాహకులను కార్పొరేటర్ అభినందించారు. – గోల్నాక, నవంబర్ 19

నిజాం కళాశాల ప్రిన్సిపాల్‌గా రాజశేఖర్ బాధ్యతలు

రాజశేఖర్‌కు పుష్పగుచ్ఛం అందిస్తున్న హుస్సేన్ షా అలీ

సుల్తాన్‌బజార్, నవంబర్ 19: నిజాం కళాశాల ప్రిన్సిపాల్‌గా ప్రొఫెసర్ ఏవీ రాజశేఖర్ నియమితులయ్యారు. ప్రస్తుతం కళాశాల ప్రిన్సిపాల్‌గా ఉన్న ప్రొఫెసర్ భీమా పదవీ కాలం పూర్తి కావడంతో ఆయన స్థానంలో రాజ శేఖర్‌ను నియమిస్తూ ఉస్మానియా యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ఉత్తర్వులు జారీ చేశారు. దీంతో ప్రొఫెసర్ ఏవీ రాజశేఖర్ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా కళాశాల బోధ న, బోధనేతర సిబ్బంది ఉస్మానియా యూ నివర్సిటీ టెక్నికల్ స్టాఫ్ అసోసియేషన్ మాజీ కార్యదర్శి హుస్సేన్ షా అలీ అందించి శుభాకాంక్షలు తెలిపారు.

సైఫాబాద్ సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్‌గా శైలజ బాధ్యతలు

శైలజకు పుష్పగుచ్ఛం అందిస్తున్న ప్రస్తుత ప్రిన్సిపాల్ లక్ష్మణ్‌నాయక్

సుల్తాన్‌బజార్, నవంబర్ 19: మాసబ్ ట్యాంక్‌లోని సైఫాబాద్ సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్‌గా ప్రొఫెసర్ శైలజ నియమితులయ్యారు. ప్రస్తుతం కళాశాల ప్రిన్సిపాల్‌గా ఉన్న జే. లక్ష్మణ్‌నాయక్ పదవీ కాలం పూర్తి కావడంతో ఆయన స్థానంలో ఉస్మానియా యూనివర్సిటీ బాటనీ విభాగానికి చెందిన ప్రొఫెసర్ శైలజను నియమిస్తూ ఉస్మానియా యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్, రిజిస్ట్రార్ ఉత్తర్వులు జారీ చేశారు. దీంతో ప్రొఫెసర్ శైలజ బాధ్యతలను స్వీకరించారు.

సమస్యలపై సమావేశం



నాంపల్లిలోని డిప్యూటీ డీవో కార్యాలయంలో నిర్వహించిన ఎస్ఆర్‌డీ చిల్డ్రన్స్ డిస్టిక్ లెవెల్ సమావేశంలో డిప్యూటీ డీవో బి. వెంకటేశ్వర్లు పిల్లల హక్కులు, సమస్యలపై ఎస్ఆర్‌డీ బృందంతో చర్చించారు. ఈ సమావేశంలో ఎస్ఆర్‌డీ బృందం సభ్యులు ఏ శివరాణి, టి. ఇందిర, భారతి, వెంకటేశ్వరి, చంద్రకళతో పాటు చిన్నారులు పాల్గొన్నారు. – సుల్తాన్‌బజార్, నవంబర్ 19

ట్రాఫిక్ సమస్య పరిష్కరించాలని ఇన్‌స్పెక్టర్‌కు వినతి

సుల్తాన్‌బజార్ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ రాంబాబుకు వినతిపత్రం సమర్పిస్తున్న గన్‌ఫౌండ్రి డివిజన్ మాజీ కార్పొరేటర్ మమతాగుప్తా

అబిడ్స్, నవంబర్ 19 : బొగ్గులకుంట ప్రాంతంలో ఉన్న చాట్ భండార్, జ్యూస్ సెంటర్‌ల ద్వారా ప్రతి నిత్యం ట్రాఫిక్ సమస్య తలెత్తుతోందని వెంటనే ట్రాఫిక్ సమస్య లేకుండా చూడాలని గన్‌ఫౌండ్రి డివిజన్ మాజీ కార్పొరేటర్ మమత సంతోష్ గుప్తా ట్రాఫిక్ పోలీసులను కోరారు. ఈ మేరకు సుల్తాన్‌బజార్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ రాంబాబును పోలీస్ స్టేషన్‌లో కలిసి వినతిపత్రం సమర్పించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. ఈ ప్రాంతంలో నర్సింగ్ చాట్ బండార్, మయూర్ పాన్ షాప్‌లతో ట్రాఫిక్ రద్దీ ఏర్పడుతోందని, దీంతో ఆ ప్రాంతం మీదుగా వెళ్లే వాహనదారులు నానా ఇబ్బందులు పడుతున్నారని, వీటిన్నింటిని దృష్టిలో ఉంచుకుని ఆ సమస్య పరిష్కారానికి స్పెషల్ డ్రైవ్ చేపట్టాలని ఆమె కోరారు. వినతి పత్రం సమర్పించిన వారిలో నాయకులు ఉన్నారు.

మహానంది పురస్కారం అందుకున్న సంజయ్

సంజయ్‌కు అవార్డును బహూకరిస్తున్న గౌరీశంకర్

రవీంద్రభారతి, నవంబర్ 19: తెలంగాణ సంస్కృతిక సాహితి సేవా ట్రస్ట్ నుంచి గాయకుడు సంజయ్ భరద్వాజ్‌కు మహానంది అవార్డును బహూకరించారు. సంజయ్ రవీంద్రభారతిలో అనేక కార్యక్రమాలలో పాటలు పాడారని, సంస్కృతిక సాహితీ సేవా ట్రస్ట్ అధ్యక్షుడు గౌరీశంకర్ సంజయ్ భరద్వాజ్‌కు అవార్డును బహూకరించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో సంఖ్యాశాస్త్ర నిపుణులు దైవజ్ఞ శర్మ తదితరులు పాల్గొన్నారు.

రేపటి నుంచి 'ఫిష్ ఫుడ్ ఫెస్టివల్'

సమావేశంలో మాట్లాడుతున్న మెట్టు సాయికుమార్

అబిడ్స్, నవంబర్ 19: ప్రపంచ మత్స్యకార దినోత్సవాన్ని పురస్కరించుకుని ఈనెల 21 నుంచి 24వ తేదీ వరకు 'ఫిష్ ఫుడ్ ఫెస్టివల్' కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు తెలంగాణ ఫిషరీస్ ఫెడరేషన్ చైర్మన్ మెట్టు సాయికుమార్ తెలిపారు. మంగళవారం తన కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ.. ఐమాక్స్ థియేటర్ పక్కన గల అంబేద్కర్ విగ్రహం గ్రౌండ్ వద్ద ఈ ఫిష్ ఫుడ్ ఫెస్టివల్‌ను నిర్వహిస్తున్నామని, శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ ప్రారంభిస్తారన్నారు. ముఖ్య అతిథులుగా మంత్రులు శ్రీధర్‌బాబు, కొండా సురేఖ, పొన్నం ప్రభాకర్, సీతక్క, టీపీసీసీ చైర్మన్ బి. మహేశ్‌కుమార్‌గౌడ్, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కార్పొరేషన్ చైర్మన్‌లు పాల్గొంటారని తెలిపా రు. ఈ ఫుడ్ ఫెస్టివల్‌లో మత్స్యకారులు వివిధ రకాల ఫిష్ వంటకాలు చేసి ప్రదర్శిస్తారని, ప్రతి భ కనబర్చిన మత్స్యకారులు ప్రముఖుల చేత అవార్డులు అందుకుంటారని తెలిపారు. ఈ ఫిష్ ఫుడ్ ఫెస్టివల్‌లో రాష్ట్ర నలుమూలల నుంచి మత్స్యకారులు పెద్దఎత్తున పాల్గొని ఈ ఉత్సవాలను విజయవంతం చేయాలని చైర్మన్ మెట్టు సాయికుమార్ కోరారు.

కుల గణను పకడ్బందీగా నిర్వహించాలి

డెడికేటెడ్ కమిషన్ చైర్మన్ వెంకటేశ్వరరావు, కమిషన్ సెక్రటరి సైదులుకు వినతిపత్రం ఇస్తున్న ఆళ్ల రామకృష్ణ

రవీంద్రభారతి, నవంబర్ 19: తెలంగాణలో ఒక కోటి 16 లక్షల గృహాలు ఉన్నాయని గుర్తించారని, ప్రతి గృహంలోని ప్రతి వ్యక్తి సమాచారం సేకరించాలని డెడికేటెడ్ కమిషన్ చైర్మన్ బుసాని వెంకటేశ్వరరావు, కమిషన్ సెక్రటరీ సైదులును ఓబీసీ హక్కుల పరిరక్షణ సమితి బృందం కోరింది. ఈ మేరకు మంగళవారం ఓ వినతి పత్రం అందజేసింది. ఈ సందర్భంగా ఓబీసీ హక్కుల పరిరక్షణ సమితి జాతీయ అధ్యక్షుడు ఆళ్ల రామకృష్ణ మాట్లాడుతూ.. సమగ్ర కులగణన సర్వేలో ఎన్యూమరేటర్లు బాధ్యతాయుతంగా పనిచేసేలా ఉండాలని, అలాగే ఎన్యూమరేటర్ల సంఖ్య పెంచేలా చూడాలన్నారు. రాష్ట్రంలో 18 శాతం ఉన్న బీసీ రిజర్వేషన్లను 42 శాతం పెంచాలని ఆళ్ల రామకృష్ణ కోరారు. బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య నేతృత్వంలో బీసీ సమగ్ర కులగణన సర్వే విజయవంతం కావాలని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో గుజ్జ సత్యం, రాజేందర్, నందగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

24న దసరా-దీపావళి ఆత్మీయ సమ్మేళనం

సుల్తాన్‌బజార్, నవంబర్ 19 : అరుంధతి సేవా మండలి (హరిజన సేవక మండలి) ఆధ్వర్యంలో ఈ నెల 24వ తేదిన దసరా–దీపావళి ఆత్మీయ సమ్మేళనాన్ని నిర్వహిస్తున్నట్లు సంఘం అధ్యక్ష, కార్యదర్శులు మిద్దె కృష్ణ, దళిత రత్న అవార్డు గ్రహీత ఎం. ధర్మేంద్ర మంగళవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. నగరంలోని 36 మాదిగ బస్తీలకు ప్రధాన కేంద్రంగా కొనసాగుతున్న మండలి భవనంలో ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు కొనసాగే ఈ సమ్మేళనంలో వివిధ రంగాలకు చెందిన మాదిగ ప్రముఖులు, పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొంటారని వారు తెలిపారు.

ఘనంగా కిన్నెర 47వ వార్షికోత్సవం

ఉత్సవాలను ప్రారంభిస్తున్న డాక్టర్ కేవీ రమణాచారి

రవీంద్రభారతి, నవంబర్ 19 : తెలంగాణ ప్రభుత్వం, భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో కిన్నెర ఆర్ట్స్ థియేటర్స్ కిన్నెర ఎడ్యుకేషనల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మంగళవారం రవీంద్రభారతిలోని మెయిన్‌హాల్‌లో సంప్రదాయ కళల ఉత్సవం, కిన్నెర 47 వార్సికోత్సవాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విశ్రాంత ఐఏఎస్ అధికారి డాక్టర్ కేవీ రమణాచారి విచ్చేసి ప్రారంభించి మాట్లాడుతూ.. తల్లిదండ్రులను మరిచిపోతున్న కాలంలో జాతి గుర్తింపునకు మాతృకలైన జానపద కళలు గురించి పట్టించుకొనే నాథుడే లేడని ఆవేదన వ్యక్తం చేశారు. సంప్రదాయ కళల పరిరక్షణలో పత్రికలు, చాన్సల్స్ కూడా భాగస్వామ్యం కావాలని ఆయన కోరారు. సంప్రదాయ కళలను భావితరాలకు అందించి తోడ్పాటు నందించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో సాహితివేత్త ఓలేటి పార్వతీశం, కిన్నెర రఘురామ్, ధార సింగ్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు. సభకు ముందు కనక రాజు శిష్యుడు సుదర్శన్ బృందంచే గుస్సాడి నృత్యం, రాజయ్య బృంద కొమ్ము కోయ నృత్యం ఎంతగానో ఆకట్టుకున్నాయి.

బాలిక అదృశ్యం

కాచిగూడ, నవంబర్ 19 : తల్లి మందలించడంతో కూతురు అదృశ్యమైన ఘటన కాచిగూడ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. ఎస్సై హెచ్.నరేశ్ తెలిపిన వివరాల ప్రకారం.. గోల్నాక ప్రాంతానికి చెందిన 16 ఏండ్ల బాలిక. పదవతరగతి చదివింది. తరుచుగా ఫోన్ చూడవద్దని తల్లి మందలించినందుకు కూతురు మనస్థాపంతో ఇంట్లోంచి వెళ్లి ఇప్పటికీ తిరిగి రాకపోవడంతో కలత చెందిన స్నేహితురాలు చుట్టుపక్కల వెతికినా ఆచూకీ లభించకపోవడంతో కాచిగూడ పోలీస్‌స్టేషన్‌లో తల్లి ఫిర్యాదు చేసింది. మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

రైలు ఢీకొని యువకుడు మృతి

కాచిగూడ, నవంబర్ 19: రైలు ఢీకొని యువకుడు మృతి చెందాడు. కాచిగూడ రైల్వే సీఐ ఎల్లప్ప వివరాల ప్రకారం.. గుర్తుతెలియని యువకుడు(25)ఫలక్‌నుమా రైల్వేస్టేషన్ సమీపంలో పట్టాలు దాటుతుండగా రైలు ఢీకొనడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. రైల్వే పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని మృత దేహాన్ని ఉస్మానియా దవాఖానకు తరలించారు. మృతుని ఒంటిపై గోధుమ రంగు చొక్కా, నలుపు రంగు ప్యాంట్ ధరించి, ఎత్తు 5.5 ఉన్నట్లు తెలిపారు. మృతుని ఎడమ చేతిపై ఇంగ్లిష్‌లో ఎంకే.. కుడి చేతిపై లవ్ గుర్తు టాటూ ఉన్నట్లు తెలిపారు. వివరాలకు 9948695948లో సంప్రదించాలని కోరారు.